కమ్యూనికేషన్ స్కిల్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్.వి. పార్థసారథి

చిక్కడపల్లి, ఆగస్టు 8 : విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రసిద్ధ కెరీర్ గైడెన్స్ నిపుణులు ఎన్.వి పార్థసారథి అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో కెరీర్ అభివృద్ధిలో కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రాధాన్యంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్థసారథి మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను ఏవిధంగా పెంపొందించుకోవాలో సూచించారు. మేజర్ రాజేశ్ కుంద్రా, డైరెక్టర్ డాక్టర్ ఎన్.ఆర్. రిషికాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టా శేఖర్ , కె.కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

పనివేళలు మార్చడంతో..ఇబ్బందులు

● పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి

అబిడ్స్, ఆగస్టు 8: గురుకుల పాఠశాలలో ఇటీవల పని వేళలను మార్చడంతో విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం పడుతున్నదని పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్‌కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం ఐదు గంటలకు గురుకుల విద్యార్థులను నిద్ర లేపితే కాలకృత్యాలు, వ్యాయామం పూర్తి చేసుకుని ఏడు గంటల వరకు అల్పాహారానికి సిద్ధం కావడమనేది ఆచరణ సాధ్యం కాదన్నారు. దాదాపు 600 మందితో నడుస్తున్న గురుకులాలు 70 శాతం ప్రైవేట్ భవనాలలోనే ఉన్నాయని, అందులో విద్యార్థుల సంఖ్యకు సరిపడా వసతులు లేవన్నారు. సాయంత్రం ఆరు గంటలకే డిన్నర్ చేసి మళ్లీ మరుసటి రోజు ఉదయం ఏడున్నర గంటల వరకు ఉండడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మార్చిన పని వేళలు గురుకుల సిబ్బంది, పిల్లల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు.

‘స్వచ్ఛదనం-పచ్ఛదనం’లో భాగస్వాములు కావాలి

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్, అధికారులు

కాచిగూడ,ఆగస్టు 8: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్ఛదనంతో అంబర్‌పేట నియోజకవర్గం రూపురేఖలు మారనున్నాయని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో4వ రోజు గురువారం నెహ్రూనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యతో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే, వివిధ శాఖల అధికారులు పరిసర ప్రాంతాల్లోని వ్యర్థాలను తొలగించి, చెత్తా చెదారాన్ని ఊడి శుభ్రం చేశారు. స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ డీసీ మారుతీ దివాకర్ పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో..

ముషీరాబాద్ : అడిక్‌మెట్ డివిజన్ ఎస్‌వీఈఎస్ స్కూల్ జీహెచ్‌ఎంపీ సర్కిల్ -15 ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఎస్‌వీఈఎస్ స్కూల్‌లో మొక్కలు నాటడంతో పాటు దోమల నివారణ మందులు చల్లారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, బస్తీని, కాలనీని స్వచ్ఛతతో ఉంచుకోవాలన్నారు.

‘స్వచ్ఛదనం..పచ్ఛదనం’ పై సమీక్ష

గోల్నాక : స్వచ్ఛదనం.. పచ్ఛదనం కార్యక్రమంపై అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. గురువారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో స్వచ్ఛదనం.. పచ్ఛదనంలో ప్రజలను భాగస్వాములను చేయాలని ఆయన సూచించారు. జీహెచ్‌ఎంసీ నోడల్ అధికారి షేక్‌లాల్, పారిశుధ్య పర్యవేక్షకుడు పాషా, శ్రీనివాస్, అరుణ్, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

వేధింపులకు గురిచేస్తున్న అధికారులను బదిలీ చేయాలి

జలమండలిలో కాంట్రాక్టర్ల బిల్లులను విడుదల చేయకుండా వేధించిన అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నత పదవులలో ఉండి అధిపత్యాన్ని చెలాయిస్తున్నారని టీపీసీసీ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పొల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. అ లాంటి అధికారులను తక్షణమే బదిలీ చేయాలని సీ ఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి గతంలోనే వినతిపత్రం అందజేశామన్నారు. – అబిడ్స్, ఆగస్టు 8

మొక్కలు పంపిణీ ..

శ్రీధర్ తదితరులతో కలిసి కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి మొక్కలు పంపిణీ చేశారు.

బాగ్‌అంబర్‌పేట డివిజన్ రామకృష్ణనగర్‌లో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా డీసీ మారుతీ దివాకర్, ఏఎంఓహెచ్ డా.హేమలత, ఇన్‌చార్జి పవన్, హార్టికల్చర్ నుంచి

– అంబర్‌పేట, ఆగస్టు 8

కేటీఆర్‌ను కలిసిన ఆనంద్‌కుమార్‌గౌడ్

కేటీఆర్‌తో ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, ఆగస్టు 8 : రాష్ట్ర ప్రజలు తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం ఆనంద్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను నందినగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తాజా రాజకీయ పరిస్థితులపై కేటీఆర్‌తో చర్చించారు. రాబోయే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, గోషామహల్ నియోజకవర్గం ప్రజలకు అండగా ఉంటానని మాజీ మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చినట్లు ఆనంద్‌కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు కావడం లేదన్నారు.

గంగ తెప్పోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.

– ముషీరాబాద్, ఆగస్టు 8

ప్రతి యేటా నిర్వహించే గంగ తెప్పోత్సవ శోభాయాత్రను విజయవంతం చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. గురువారం తెలంగాణ గంగ తెప్పోత్సవ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్‌ను తెలంగాణ గంగ తెప్పోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి బిజ్జి కనకేష్ కుమార్,

వాటర్‌వర్క్స్ పనులపై సమీక్ష

అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ఆగస్టు 8 : అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గురువారం వాటర్‌వర్క్స్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్స్ ఆఫ్ ఆపరేషన్-1 విజయరావుతో సమావేశమై నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారికి అభినందనలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో వాటర్‌వర్క్స్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు, ఇంకా మంజూరు చేయాల్సిన పనులను చర్చించారు. వెంటనే నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీజీఎం కృష్ణ, మేనేజర్లు రోహిత్, మాజిద్, భావన తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే .. ప్రకృతి విపత్తులు

సమావేశంలో మాట్లాడుతున్న సాయిభాస్కర్‌రెడ్డి

చిక్కడపల్లి, ఆగస్టు 8: ప్రకృతి విపత్తులకు, విలయాలకు ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణే కారణమని సెంటర్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ నక్క సాయిభాస్కర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాలు మేల్కొనకపోతే..భవిష్యత్తులో మరిన్ని విపత్తులు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విపత్తులకు కారణం ప్రకృతి ప్రకోపమా- మానవ తప్పిదమా అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. గురువారం టోలీచౌకి, నానల్‌నగర్ డివిజన్‌లలో స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమాన్ని జీహెచ్‌ఎంసీ సర్కిల్ -13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బస్తీ వాసులకు మొక్కలను అందజేశారు. – మెహిదీపట్నం ఆగస్టు 8

కల్లుగీత కార్మికుల బాగోగులు పట్టవా..!

సమావేశంలో మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు ఎంవీ రమణ

చిక్కడపల్లి,ఆగస్టు 8: కల్లుగీత కార్మికులు ప్రమాదంలో మరణిస్తున్నా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వారి బాగోగులను పట్టించుకోరా అని కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు ఎంవీ రమణ ప్రశ్నించారు.గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికుల పెండింగ్‌లో ఉన్న గీత కార్మికుల ఎక్స్ గ్రేషియాను వెంటనే ఇవ్వాలని, ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్యదర్శి బెల్లకొండ వెంకటేశ్వర్లు, వెంకట నర్సయ్యలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయండి

ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించడానికి చేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వేగంగా పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. గురువారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కట్టాను ఎమ్మెల్యే కలిసి పలు సమస్యలపై చర్చించారు. స్పందించిన జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆయా అధికారులతో చర్చించి పనులను తొందరగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

– మెహిదీపట్నం ఆగస్టు 8

దుగ్గిరాల సేవలు మరువలేనివి

ప్రముఖ నటుడు, దర్శకులు దుగ్గిరాల సోమేశ్వరరావు సంస్మరణ సభ గురువారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్, ఆచార్య కె. హనుమంతరావు, డాక్టర్ బి. హెచ్ పద్మప్రియ, శ్రీధర్ బీచరాజు, మల్లాది గోపాలకృష్ణ, వెంపటి రాధాకృష్ణ తదితరులు పాల్గొని దుగ్గిరాల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన నాటకరంగానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

– తెలుగు యూనివర్సిటీ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత్స్యకారులకు వ్యతిరేకంగా బిల్లును తీసుకు రావడాన్ని నిరసిస్తూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఆలిండియా ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షుడు ఫర్నేడో, మాజీ ఎంపీ ప్రతాప్, జాతీయ కార్య వర్గ సభ్యులు, తెలంగాణ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, నాయకులు పాల్గొన్నారు.

– అబిడ్స్, ఆగస్టు 8

సంగీత నృత్య కళాశాలలో అడ్మిషన్లు స్వీకరణ

కార్వాన్, ఆగస్టు 8 : గుడిమల్కాపూర్‌లోని సత్యనారాయణ నగర్‌లోని అన్నమాచార్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో ఆగస్టు 31 వరకు రూ. 50 జరిమానాతో అడ్మిషన్లు పొందవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ రమణమూర్తి తెలిపారు. సంగీత కళాశాలలో కర్ణాటక, హిందుస్థాని సంగీతం, తబల, మృదంగం, కూచిపుడి నృత్యం, తదితర కోర్సుల్లో అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. 10 నుండి 50 ఏండ్ల లోపు అర్హులన్నారు. కళాశాల పని వేళలు మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఫోన్ నెంబర్ 040-23523850లో సంప్రదించాలన్నారు.

సాంస్కృతిక పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 8: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో సాంస్కృతిక, సాహిత్య, కవితలు, దేశభక్తి గీతాలు, నృత్యాలు, శాస్త్రీయ, జానపదం తదితర అంశాలలో బాల బాలికలకు ఈ నెల 11న నగరంలో పోటీలు నిర్వహించనున్నట్లు సర్వేజనా సుఖినోభవంతు సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఇ.ఎస్.ఎస్ నారాయణ మాస్టారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహికులు 9652347207 లో సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

శ్రీనివాస్‌రెడ్డి కోర్టుకు హాజరు

నాంపల్లి కోర్టులు, అగస్టు 8 (నమస్తే తెలంగాణ) : జూన్ 1న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి సమయంలో నాంపల్లిలోని అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్ వరకు చేపట్టిన కొవ్వొత్తుల ర్యాలీ అనుమతికి విరుద్ధంగా నిర్వహించారని కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా బనాయించిన కేసులో భారతీయ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి గురువారం కోర్టుకు హాజరయ్యారు. సమన్లను అందుకున్న నిందితుడు 1వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరయ్యారు. విచారణ కొనసాగుతున్నదని నిందితుడి తరపు న్యాయవాది లక్ష్మణ్ తెలిపారు.

గోల్కొండ సబ్ రిజిస్ట్రార్‌గా శ్రీనివాసులు

మెహిదీపట్నం, ఆగస్టు 8 : ప్రజలకు రిజిస్ట్రేషన్‌లలో ఇబ్బందులు లేకుండా ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేస్తానని గోల్కొండ సబ్‌రిజిస్ట్రార్‌గా నియమితులైన ఎన్.శ్రీనివాసులు అన్నారు. హయత్‌నగర్ నుంచి బదిలీ వచ్చిన ఆయన గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌కు ఆర్టీసీ బస్సులు

కాచిగూడ,ఆగస్టు 8: ప్రయాణికులకు సేవలే పరమావధిగా సేవలు అందిస్తున్నట్లు కాచిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ టి.రఘు అన్నారు. గురువారం డిపోలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల ఫిర్యాదులు, వారి సౌకర్యం కోసం గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు, రీజినల్ మేనేజర్ వరప్రసాద్ ఆదేశాల మేరకు ఈ నెల 9 నుంచి కాచిగూడ బస్‌స్టేషన్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు.

భవిష్యత్ తరాలకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ

అన్నపూర్ణనగర్‌లో కార్పొరేటర్ దూసరి లావణ్యగౌడ్‌తో కలిసి డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

గోల్నాక, ఆగస్టు 8: అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పైప్‌లైన్లు శిథిలావస్థకు చేరి స్థానికులను వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు మోక్షం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి భవిష్యత్తు తరాలకు అనుగుణంగా పైప్‌లైన్ల ప్రక్షాళన చేపడుతున్నామని తెలిపారు. గురువారం గోల్నాక డివిజన్ అన్నపూర్ణనగర్ లో దాదాపు రూ.9 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ల పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కిడ్నాపర్ అరెస్టు.. తల్లి ఒడికి చిన్నారి

మారేడ్‌పల్లి, ఆగస్టు 8: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కిడ్నాప్‌నకు గురైన ఐదేండ్ల బాలికను రైల్వే పోలీసులు చేరదీసి తల్లికి అప్పగించి, కిడ్నాపర్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. గురువారం రైల్వే పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను రైల్వే డీఎస్పీ జావేద్, ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ వెల్లడించారు. జగద్గిరిగుట్టకు చెందిన జావేద్, ఎండీ గౌసియా బేగం దంపతులు. వీరికి ఇద్దరు కుమార్తెలు. ఈ నెల 6న సాయంత్రం గౌసియా బేగం తన ఇద్దరు కుమార్తెలను తీసుకొని జనగాంలోని తన అమ్మమ్మ ఇంటికి వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం నంబర్ -1లో కుమార్తెలతో కలిసి కూర్చోంది. రాత్రి 8.30 గంటల సమయంలో స్టేషన్ బయట నుంచి భోజనం తీసుకువచ్చేందుకు తల్లి గౌసియా బేగం పెద్ద కుమార్తెనువెంట తీసుకొని వెళ్లింది. ఐదేండ్ల చిన్న కుమార్తె నైరాబేగంను మరుగు దొడ్ల వద్ద కూర్చోబెట్టి వెళ్లింది. భోజనం తీసుకొని వచ్చి చూడగా.. చిన్న కుమార్తె కనిపించలేదు. దీంతో 7న గౌసియాబేగం రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు.. రైల్వే స్టేషన్ గేట్ నంబర్ 1 నుంచి కిడ్నాపర్ బాలికను తీసుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. బాలిక, కిడ్నాపర్ మెహిదీపట్నం బస్టాండ్ సమీపంలో ఉన్నట్టు రైల్వే పోలీసులు గుర్తించారు. నిందితుడు పర్వేజ్ (35) మణికొండలో ఉంటూ ఓ చికెన్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. ఈ నెల 6న రాత్రి ఒంటరిగా కూర్చున్న బాలిక నైరాబేగం తీసుకొని మెహిదీపట్నం వెళ్లాడు. బాలిక కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి.. డబ్బుల కోసం నిందితుడు డిమాండ్ చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు అతడిని పట్టుకున్నారు. బాలికను క్షేమంగా తల్లికి అప్పగించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అండగా టీఎన్జీవో

పదవీ విరమణ చేసిన టీఎన్జీవో వక్ఫ్‌బోర్డు యూనిట్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీంను సన్మానిస్తున్న టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ

సుల్తాన్‌బజార్,ఆగస్టు 8 : ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీఎన్జీవో సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీలు అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు టీఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం పదవీ విరమణ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ,సభ్యులు పదవీ విరమణ చేసిన సయ్యద్ ఇబ్రహీంను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి టీఎన్జీవో సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కేఆర్ రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్,సభ్యులు ఖాలేద్ అహ్మద్,ఏ పీఆర్‌వో మహ్మద్ వహీద్,యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

‘పండుగ సాయన్నగా మార్చాలి’

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 8: బడుగు, బలహీన వర్గాల స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల కోసం ప్రాణాలను అర్పించిన తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న చరిత్రను వక్రీకరించేలా ఏపీ డిప్యూటీ సీఎం, సినీ నటుడు పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరిహర వీరమల్లు చిత్రంలో చూపెట్టేలా దర్శకులు, నిర్మాత కుట్రలు చేస్తున్నారని ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివ ముదిరాజ్ అన్నారు. పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి సందర్భంగా గురువారం గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివ ముదిరాజ్ మాట్లాడుతూ సినిమా పేరును పండుగ సాయన్నగా మార్చాలని సూచించారు.

సుప్రభాతం పుస్తకావిష్కణ

రవీంద్రభారతి,ఆగస్టు 8 : తెలంగాణ భాషా సాంస్కృతిక ,రవిఅండ్ రవి అసోసియేషన్ ఆధ్వర్యంలో రవి అండ్ రవి అసోసియేషన్ 15వ వార్షికోత్సవం సందర్భంగా రవి,నటుడు మాడ్గుల వెంకటకృష్ణమోహన్ రచించిన సుప్రభాతం పుస్తకవిష్కరణ, సుప్రభాతం సాంఘిక నాటిక 1232 ప్రదర్శన రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ,ప్రముఖ సాహితివేత్త ఓలేటి పార్వతీశం విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి సుప్రభాతం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐరేని రమేష్,రామాయణం సత్యనారాయణ,గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు.

తమిళ నాడు వైద్య బృందం ఈఎన్టీ,ఉస్మానియా దవాఖానల సందర్శన

సుల్తాన్‌బజార్,ఆగస్టు 8: కోఠిలోని ప్రభుత్వ ఈఎన్‌టీ దవాఖానాను తమిళనాడుకు చెందిన వైద్య బృందం సందర్శించారు. ఈ మేరకు గురువారం ఈఎన్టీ దవాఖానాలో తమిళనాడుకు చెందిన టీఎన్‌హెచ్‌ఎస్‌పీజీడీ డాక్టర్ రవిబాబు శివరాజ్, డీడీడీపీహెచ్ అండ్ పీఎం డాక్టర్ పర్వీన్, డీడీడీఎంఈ అండ్ ఆర్ డాక్టర్ వి షింటేల్ కుమార్ బృందం ఈఎన్‌టీ దవాఖానాలో సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను దవాఖాన ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ టి శంకర్‌ను అడిగి తెలుసుకున్నారు.దవాఖానాలో ఓపీ రోగుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ,ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భవ అమలు తీరు,చిన్న పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు,రోగులకు అందిస్తున్న ఆహారం తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ అనిల్‌కుమార్,నర్సింగ్ సూపరింటెండెంట్ కస్తూరి,ఆఫీస్ సూపరింటెండెంట్ సునీల్, సీనియర్ అసిస్టెంట్ సంతోష్ తివారీ,జూనియర్ అసిస్టెంట్ రవి,హెల్త్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ రెడ్డి, సూపర్‌వైజర్ శ్రీనివాస్, మధు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీఆర్టీటీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే గోపాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

ముషీరాబాద్, ఆగస్టు 8 : అడిక్‌మెట్ డివిజన్‌లోని టీఆర్టీ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని బస్తీ వాసులు గురువారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బస్తీలో నెలకొన్న వీధి దీపాలు, రోడ్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలలి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కె ప్రేమ్‌కుమార్, డి.శ్రీకాంత్, టక్క శ్రీను, డి.సునీల్, కె సందీప్, వంశీకృష్ణ, ఎం సందీప్, సాయినరేష్, జీవన్, కె.శివం, తరుణ్, అశీత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జయసింహ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాల